
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం 29 ఏప్రిల్ 2025 6 పేజీలు





## భూభారతి చట్టంతో
# భూ వివాదాలకు చెల్లుచీటీ

### - సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అవకాశం
### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రైతు ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం రెంజల్, ఎడపల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం (మిగతా 2లో)




## భర్త హత్యకు
# కుట్ర చేసిన భార్య

### - సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర
### - నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను హత్య చేసేందుకు కుట్ర పన్నిన భార్యను, మిగతా 5గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మాచారెడ్డి మండల (మిగతా 2లో)






# లంచం తీసుకుంటే రూమ్‌లో వేసి కొడతా

### - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు
### - ప్రతి ఒక్కరికి బువ్వ పెట్టేదే భూమి
### - తాత, ముత్తాతల భూమిని పార్ట్ బి లో పెట్టారు
### - అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య నిజాంసాగర్**

ప్రజలకు పనులు చేయిస్తామని చెప్పి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని లంచం తీసుకుంటే వారిని రూములో వేసి కొడతానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం నిజాంసాగర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన నూతన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో (మిగతా 2లో)




# ప్రజావాణికి 114 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు(మిగతా 2లో)

## భూభారతి చట్టంపై జిల్లా కేంద్రంలో
# అవగాహన కల్పించాం

### - మండల కేంద్రాల్లో కూడా అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్నాం
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో, మహమ్మద్నగర్ రైతువేదికలో, బాన్సువాడ రెడ్డి సంఘంలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని (మిగతా 2లో)



# భూభారతి చట్టంతో భూ వివాదాలకు చెల్లుచీటీ

**(మొదటి పేజీ తరువాయి)**

జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. ధరణిలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూదార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాదీ భూముల వివరాలతో కూడిన రికార్డులను కూడా నిర్వహిస్తారని తెలిపారు. భూముల రికార్డులకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉంటే, రైతులు ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భుభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటే రూమ్‌లో వేసి కొడతా

**(మొదటి పేజీ తరువాయి)**

పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు నూతన భూభారతి చట్టాన్ని ఉపయో గించుకోవాలి అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తహసీల్దారును కలిసి ఆ సమస్యలను విన్నవించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి బువ్వ పెట్టేదే భూమి అన్నారు. గతంలో నక్సలైట్ ఉద్యమానికి నాంది భూ పోరాటం అన్నారు. గతంలో నిజాం భూ సంస్కరణలు ముందు చూపుతో చేసినట్లు కనబడుతుందన్నారు. జుక్కల్ నియోజక వర్గంలో దళారులకు తావులేదని ఈ చట్టం రైతుల హక్కు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రికార్డుకు ఉన్న భూమికి గ్రామంలో ఉన్న భూమికి లెక్కలు అడ్డగోలుగా జమాబంధీలాగా చేశారన్నారు. భూమి దున్ని శిస్తు కడుతున్న రైతు పై ధరణి పిడుగు వచ్చి పడ్డది అన్నారు. కాస్తు చేస్తున్న పేదవారి భూమి పోయిందన్నారు.భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు మీ పాత ఆధారాలను అధికారుల ముందు పెడితే వారు మీ సమస్యలను పరిష్కరిస్తారు అన్నారు. ప్రతి రైతు గుంట భూమి భూభారతిలో పక్కాగా ఉంటుంది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తాత ముత్తాతల నుండి వచ్చిన భూమి పార్ట్ బి లో వేశారన్నారు. సోలాఖానా లేకుండా చేశారని, గత ప్రభుత్వంలో 18 లక్షల అప్లికేషన్లు రాగా వాటిని మూసేశారన్నారు. భూభారతి చట్టం ద్వారా మీ భూమి మీద మీకు పూర్తి హక్కు ఉంటుంది అన్నారు. పేదోళ్ల ప్రాణాలు తీయడానికి తెచ్చిన ధరణిని తీసేశామన్నారు. గతంలో పట్టా భూములను సైతం పార్ట్ బి లో చేర్చడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారని రైతు భరోసా సైతం వారికి దక్కకుండా నష్టపోయారన్నారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, తహసీల్దార్ బిక్షపతి ఎంపీడీవో గంగాధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, లతోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై జిల్లా కేంద్రంలో అవగాహన కల్పించాం

**(మొదటి పేజీ తరువాయి)**

తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డుల లో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుట ేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమ ులకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటు ందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆరీ ్డఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకో వచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలి పారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అను మానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గత ంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పు లో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించు కున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసు పుస్తమలో సర్వే మ్యాప్‌ను ఉంచడం జరుగుతుం దన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగ ుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకి ంగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. నిజాం సాగర్ లో జరిగిన రైతు సదస్సులో జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ, గడిచిన కాలంలో భూమి కోసం పోరాటాలు జరిగాయని వివరించారు. భూముల వివరాలు కాగితాలపై ఒక లెక్క, ఫిజికల్ గా మరో లెక్క ఉండేవన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసి భూదార్ కార్డ్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. సాధా బైనామా దరఖా స్తులను పరిశీలించి విచారణా చేసి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణీ వలన రైతుల ప్రాణాలు పోయాయని తెలిపారు. ఎవరి భూమి వారికే చెందడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. జుక్కల్ నియోజక వర్గంలో దళారుల ప్రమేయం ఉండకూడదని, అలా చేసిన పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరి ంచారు. పోడు భూముల సమస్యలు పరిష్కరిం చాలని కలెక్టర్ ను కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయి ంపుల్లో అవకతవకలు జరగకూడదని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, బాన్సు వాడ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, ఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# భర్త హత్యకు కుట్ర చేసిన భార్య

**(మొదటి పేజీ తరువాయి)**

పరిధిలోని ఫరీద్ పేట గ్రామ శివారులో మోటార్ సైకిల్ పై డ్యూటీకి వెళ్తున్న ఘనపురం గ్రామానికి చెంది న సాడెం కుమార్ అనే యువకుడిని ఈ నెల 21న ఇనుపరాడ్లతో దాడి చేసి హత్యాయత్నం చేశారని తెలి పారు. బాధితుడు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేశారని పేర్కొన్నారు. కామారెడ్డి ఏఎస్పీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక బ్రుందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశామన్నారు. దర్యాప్తులో అదుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారించగా వారు తమ నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. నిందితుల్లో ఫిర్యాదు దారుడి భార్య సాడెం రేణుక కూడా ఉందన్నారు. తుది విచారణలో వివాహేతర సంబంధం నేపథ్యంలో రేణుకు తన భర్త హత్యకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు కాంపల్లి మహే ష్ రాజన్న సిరిసిల్లా జిల్లా తంగళ్ల పల్లి గ్రామ సమీప ంలోని లలితమ్మ దేవాలయంలో పూజారిగా పని చేస్తున ్నారని తెలిపారు. అక్కడే ఘనపురం గ్రామానికి చెందిన సాడెం రేణుకతో పరిచయం ఏర్పడి క్రమంగా వారిద్దరి మధ్య వివాహేతర సంబంధానికి దారి తీసిందన్నారు. రేణుక భర్త కుమార్ తమ సంబం ధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన ఇద్దరూ కలిసి కుమార్ ను హత్య చేయాలని కుట్ర పన్నారని తెలిపారు. కుమార్ మరణి ంచిన తరువాత అతని ఆస్తిని అనుభవించాలని ప్రణా ళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కుట్రను అమలు చేయడానికి అల్వాల్ కు చెందిన మహమ్మద్ అశ్వాక్ కు రూ.15లక్షు సుపారీకొ ఒప్పిం చి, అతని అనుచరులైన ముబిన్, అమీర్, అన్వర్, మోసిన్లకు అడ్వాన్స్‌గా రూ.2లక్షలు ఇచ్చారని తెలిపారు. వారి పథకం ప్రకా రం కుమార్ కార్యాలయానికి వెళ్లే మార్గాన్ని గుర్తించి మాచారెడ్డి మండల పరిధిలోని ఫరీద్ పేట గ్రామ సమీపంలోని సోలార్ ప్లాంట్ వద్దకు హత్యకు అనువైన ప్రదేశాన్ని ఎంచుకున్నరని తెలిపారు. దీంతో ఈనెల 21న ఉదయం కాంపల్లి మహేష్, అశ్వాక్, అతని అనుచరులు కుమార్ ను వెంబడించి ఇనుప రాడ్లతో విచక్షణా రహితంగా దాడి చేసి గాయ పరిచారని తెలిపారు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు రావడం గమనించిన నిందితులు అక్కడి నుండి పరార య్యారని తెలిపారు. ఈ కేసులో ఐదు గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక కారు, ఒక ఆటో, ఒక గొడ్డలి, రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్నమిగతా వారిని త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. కేసును సమర్థవంతంగా ఛేదిండంలో క్రుషి చేసిన కామారెడ్డి రూరల్ సీఐ.ఎస్.రామన్, మాచారెడ్డి ఎస్ఐ.వై. అనిల్, క్రైం టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# ప్రజావాణికి 114 ఫిర్యాదులు

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్‌తో పాటు, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు వరం

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య నిజాంసాగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి- భూమి హక్కుల రికార్డు ఆర్ఓఆర్ చట్టం 2025 రైతులకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన నూతన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు నూతన భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండేవని ప్రస్తుతం నూతన భూభారతి చట్టంలో 6 మాడ్యూల్స్ ఉన్నాయి అన్నారు. రైతుల భూములను త్వరలో డ్రోన్ల



ద్వారా సర్వే చేసి రైతుల భూములను పక్కాగా గుర్తించి హద్దులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రతి పట్టాదారుడికి భూదారు కార్డు వస్తుందన్నారు. ధరణిలో సమస్యలు పరిష్కారం కానీ రైతుల సమస్యలు ఈ నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. నూతన భూభారతి చట్టం గురించి రైతులందరూ తెలుసుకోవాలన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గారు రైతుల కోసం, రైతు సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాం సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికా ర్జున్ మండల ప్రత్యేక అధికారి ప్రమీల, తహసి ల్దార్ బిక్షపతి ఎంపీడీవో గంగాధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, అధికారులు, మండలంలోని గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ, గాంధీ దృష్టిలో విద్య అనేది సమానత్వం సాధించడానికి ఒక సాధనమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గాంధీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకుల విద్య దేశాభివృద్ధికి తోడ్పడు తుందనీ, అలాంటి విశ్వవిద్యాలయాలలో నేడు పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. తమకు ఇప్పటివరకు కనీస వేతనం కూడా లేదని అన్నారు. జి.ఓ 21 ని సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ వి విక్టర్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణి లో (95)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులను పాఠశాలల ప్రారంభం నాటికి అందించాలి

సూర్య- బిక్కనూర్



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల కోసం ఉచితంగా అందించే ఏకరూప దుస్తులను, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అందించాలని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. సోమవారం ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ కు దుస్తులకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. వేసవి సెలవులలో మహిళా సమైక్య సభ్యులచే దుస్తులను కుట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి సంపత్, ఐకెపి సిబ్బంది ఉన్నారు

## సౌత్ క్యాంపస్ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

సూర్య- బిక్కనూర్



మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివ ర్సిటీ వరదలోని దక్షిణా ప్రాంగణ లేడీస్ హాస్టల్ వార్డెన్ పై జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌత్ క్యాంపస్ విద్యార్థినీలు హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు మొలిచి, పాములు వస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సోమవారం సౌత్ క్యాంపస్ ను సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడ మొలచిన పిచ్చి మొక్కలను చూసి వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ తో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన పిచ్చి మొక్కలను తొలగింప చేశారు. అనం తరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఏవైనా సమస్య లు ఉంటే తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు భరోసా కల్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంట మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, సౌత్ క్యాంపస్ విద్యార్థినీలు ఉన్నారు

## ఉపాధి హామీ పనులను పర్శిలించిన ఎంపీడీవో

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తాండ గ్రామపంచాయతీ పర్దిలోని గాంధీనగర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను లింగంపేట్ ఎంపీడీవో నరేష్ పశిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహాయకునికి సూచించారు. ఎండలు తీవ్రమైందున కూలీలు ఉదయం పూట పనులకు వచ్చి ఎండ కాకముందే ఇంటికి వెళ్లాలని తెలిపారు. అనంతరం కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కూలీలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. వీరి పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## తగ్గేల్లిలో ఈత చెట్లు దగ్ధం... రెండు లక్షల నష్టం

సూర్య బోధన్



నిజామాబాద్ జిల్లా సాలూరు మండలం, తగ్గేల్లి గ్రామ శివారులో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు ఐదు ఎకరాల్లో ఉన్న ఈత చెట్లు పూర్తిగా కాలిపోయాయి. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ఈత కార్మికుడు మల్లెపూల లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈత చెట్లే జీవనాధారమని, అవి కాలిపోవడంతో తమ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని ఆయన తెలిపారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ తమను ఆదుకోవాలని ఆయన మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా విషాద ఛాయలు నింపింది. అధికారులు స్పందించి నష్టపోయిన ఈత కార్మికులకు సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

సూర్య- బాన్సువాడ.



బాన్సువాడ మండలంలోని కాదలాపూర్ గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవాళికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, అల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్య నాయక్ రాథోడ్, సురేష్, పుండలిక్, నాగేందర్, బంగారు మైశయ్య, మన్నె చిన్న సాయిలు, గైని రవి, కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, పోతురాజు సాయిలు, మన్నె నాగభూషణం, మారుతి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ నగరం లో కారు భీభత్సవం

సూర్య - మోపాల్



నగరంలో ఓ కారు భీభత్సవం సృష్టించింది బైపాస్ నుంచి జీజీ కళాశాల వెళ్లే రోడ్డులో చంద్రశేఖర్ కాలనీ చౌరస్తా వద్ద సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో డ్రైవర్ కారును వేగంగా నడుపుతూ రోడ్డు పక్కన టోపీలు విక్రహిస్తున్న వ్యక్తిని ఢీ కొట్టాడు. అనంతరం ఓ లూనాను కూడ ఢీ కొట్టి తర్వాత డ్రైనేజి గోడకు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో టోపీలు విక్రయిస్తున్న వ్యక్తికీ గాయాలు అయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరశీలించారు. కారు నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## అక్రమ ఇసుక డంపుల సీజ్

సూర్య,భీమ్‌గల్



భీమ్‌గల్ మండలం బెజ్జోర గ్రామంలో అక్రమ ఇసుక డంపులను పోలీసుల సమక్షంలో రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. రాత్రి సమయంలో బెజ్జోర గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సుమారు 20 ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంపులను సీజ్ చెయ్యడం గమనార్హం. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు తెలిపారు.

## రెంజల్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ గా కొనుగోలు చేపట్టాం

సూర్య రెంజల్



మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు కొనుగోలు కేంద్రాల ద్వారా భారీగా వరి ధాన్యాన్ని కొనుగో లు చేసినట్లు క్లస్టర్ అధికారి జీమాఉ ద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి కొనుగోలు కేంద్రాలు పరిధిలో జరుగుతున్న మూడు ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాల పనితీరును ఆయన పరిశీలించారు. సహకార సొసైటీ ఆధ్వర్యంలో నేటి వరకు సుమారు 254 లారీలలో, 649 క్వింటాళ్ల, 1,52,000 సంచుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకై లారీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, గని సంచులను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్, డైరెక్టర్ నారాయణ, సిబ్బంది కిషోర్, శ్రీనివాస్, రైతులు తదితరులు ఉన్నారు.

## పండరీపూర్ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న పోచారం

సూర్య- బాన్సువాడ.



మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం రుక్మిణీ పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. విట్ఠలేశ్వరుని భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే భూ భారతి

**- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య రెంజల్**

రైతుల భూములపై వారికి పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టం తెచ్చిందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రంజాన్ మండల రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఎవరికైనా భూ సంబంధిత సమస్యలు ఉంటే వాటిని భూభారతి ద్వారా పరిష్కరించేందుకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, తద్వారా రైతులకు భూములపై పూర్తి భరోసా లభిస్తుందని అన్నారు. భూ భారతి (భూమి హక్కుల రికార్డు) చట్టం-2025 పై,రైతులకు ఒక్కో అంశం వారీగా పవర్ పాయి ంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించను ందని అన్నారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అర్జీలు అందించవచ్చని సూచించారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. కానీ ప్రస్తుత భూభారతి చట్టం కింద భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే



అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ ఉండడం వల్ల ఏ మాడ్యూల్ కింద దరఖాస్తు చేయాలన్నది తెలియక ఒకింత ఇబ్బందులు పడేవారని, భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులు అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన ఆధార్ తరహాలో భూధార్ సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. భూ వివరాలతో పాటు భూమి హద్దులతో కూడిన సర్వే మ్యాప్ పట్టా పాస్ పుస్తకానికి జత చేయబడుతుందని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుం టుందనే దానిపై రైతులు సలహాలు, సూచనలు చేయవచ్చని సూచించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రఫీ హైమద్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషన్ రెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు సాయ రెడ్డి, సిహెచ్ రాములు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ నేతలకు అసదుద్దీన్ ఓవైసీ స్ట్రాంగ్ కౌంటర్

**సూర్య - మోపాల్,**

మా దగ్గర అణు బాంబులు ఉన్నాయని అరగంటలో భారత్ పై దాడి చేయగలమని పాక్ నేతలు చేస్తున్న వాక్యాలపై ఎంఐఎం అధ్యక్షుడు ఎంపీ అసదుద్దీన్ స్పందించారు. పాకిస్తాన్ నేతలకు తన దైన రీతిలో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర లో జరిగిన బహిరంగ సభలో ఓవైసీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పాక్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. భారత్ కంటే పాకిస్తాన్ అర్ధ శతాబ్దం వెనుక బడి ఉంది. మీ బడ్జెట్ మా సైనిక బడ్జెట్ కూడ సమానం కాదని ఏద్దేవా చేసారు. తమ వద్ద నూక్లియర్ బాంబులు ఉన్నాయని పదే పదే చెపుతుంది. మీరు వేరే దేశంలోకి వెళ్లి అమాయక ప్రజలను చంపితే ఏ దేశం ఊరుకోదు అని హెచ్చరించారు. పహాల్ గామ్ పర్యాటకులను చంపే ముందు ఉగ్రవాదులు మతాన్ని అడిగారు. ఈ చర్య ఐఎస్ఐఎస్ వారసులని చెపుతుంది అని ఒవైసీ మండి పడ్డాడు. భారత దేశాన్ని లక్ష్యం చేసుకొని పాక్ కొన్ని ఏండ్లుగా ఉగ్ర వాదులకు శిక్షణ ఇస్తుందని అన్నారు. పాకిస్తాన్ ఆర్థికంగా మరింత బలహీనం చేసేందుకు ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. టీవీ



ఛానల్సలో కొందరు యాంకర్స్ కాశ్మీర్ ప్రజలను వెతిరేకంగా మాట్లాడుతున్నారని అది సరి కాదు. కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమే కశ్మీర్ ప్రజలు భారతీయులే వారిని మనం ఎలా అనుమానించగలం అని వాక్యాణించారు. ఉగ్రవాదులతో పోరాడుతు ప్రాణాలను అర్పించిన ఓ వ్యక్తి, గాయపడిన ఓ పిల్ల వాడిని రక్షించిన వ్యక్తి కాశ్మీర్ వారే అని పెర్కన్నారు పెర్కన్నారు.

## ఘనంగా భీరప్ప కామరథిల కల్యాణ మహొత్సవం

**సూర్య- పిట్లం**



పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో బీరప్ప కామరతిల కల్యాణ మహొత్సవాన్ని సోమవారం మల్లికార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు నూతనం గా నిర్మించిన బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను మల్లికార్జున కురుమ సంఘ సభ్యులు గొంగళి కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు గోసాయిపల్లి మల్లేశం మాట్లాడుతు బీరప్ప కామరథిల కల్యాణ మహొత్సవాలు ఈ నెల 23న ప్రారంభమయ్యాయని మే 2న ముగుస్తాయని తెలిపారు. ఈ ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థుల సహాకారంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం, పెద్ద కొడప్ గల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మండ్లు, మహేందర్ రెడ్డి,నాయకులు మల్లప్పపటేల్, సాయిరెడ్డి,పాపిరెడ్డి,ఇస్మాయిల్ పటేల్,లింగం గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కామారెడ్డి హొటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని ఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య షేక్ అబ్దుల్. రాములు అరుం ధతి. గోపాల్. విద్యార్థినీ విద్యార్థులు స్వామిగౌడ్, లక్ష్మణ్, రమేష్, రామ స్వామి, ప్రతాప్,మల్లేష్, శ్యాం బాబు. బొర్రా రాజు,స్వామి,సతీష్ కిషోర్,మహేష్,వీరేశం, బాలు, గంగరాజు, రవి,రమేష్, లక్ష్మి నారాయణ, తాహర్, నరేష్ చారి, రవి, బాలయ్య, రమేష్,శ్యాములు, బండారి శ్రీను,నర్సవ్వ,మాధవి, రాజేశ్వరి, ధన లక్ష్మి,అరుణ, రజిత,స్వరూప, బాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## కిష్టాపూర్ లో అఖండ హరినామ సప్తహా

**సూర్య -పిట్లం**



పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహా నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమ వేడుకలు సోమవారం పోచయ్య మహారాజు అధ్యక్షతన ఘనంగా ప్రారంభించామని, కిష్టాపూర్ గ్రామానికి చెందిన భక్తులు నారాయణ టీచర్ తెలిపారు. ఈ సప్తహ కార్యక్రమం 28/4/2025 నుండి 5/5/2025 వరకు ఏడు రోజులపాటు నిరంతరంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమ వేడుకలు ప్రతిరోజు ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. కాకడ హారతి తో ప్రారంభమై ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు ఘాత పూజ మరియు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు ప్రవచన కార్యక్రమం , మరియు7, గంటల నుండి 9 గంటల వరకు హరిపాట్ కార్యక్రమం,9 నుండీ రోజువారీగా ప్రత్యేకత పొందిన గొప్ప గొప్ప మహారాజులచే కీర్తన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. వారం రోజులపాటు ఎవరు కూడా గ్రామంలో మాంసాహారాలు ముట్టుకోవద్దని మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు .కార్యక్రమంలో భక్తులు నారాయణ టీచర్, గ్రామ పెద్దలు దామోదర్ రాజ్ , బాలరాజు కండక్టర్ .? తుపాకుల సాయిలు , అవారి గంగాధర్ , నిత్య హరినామ సంకీర్తన భజన మండలి భక్తులు మార్గం సాయిలు, గంపలి హన్మండ్లు, తుపాకుల బాలరాజ్, డి. బాల్ రాజ్ , సత్తయ్య, పండరి, , టి.బాలరాజ్ , కే గంగారం , కయ్యా భూమయ్య , గాయకులు జ్ఞానేశ్వర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గోర్గల్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులు వరి ధాన్యాన్ని చన్నీ పడుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం వేగవంతం చేయాలని తూకం చేసిన ధాన్యాన్ని వెనువెంటనే లారీల్లో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని నిర్వాహకుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తహసిల్దార్ బిక్షపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, అచ్చంపేట సహకార సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, రామా గౌడ్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి**

**సూర్య నిజంసాగర్**



గ్రంథాలయాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంసాగర్ వచ్చిన ఆయన గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయం సమస్యలను సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి సహకారంతో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను విస్తరిస్తూ యువతలో పఠన సంస్కృతిని పెంపొందించే దిశగా కృషి చేస్తామన్నారు.. ప్రజలు గ్రంథాలయాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, విజ్ఞానం వ్యాప్తికి ఇది పెద్ద వేదిక అవుతుందని ఆయన అన్నారు. మండల కేంద్రానికి వచ్చి ఆయనకు గ్రంథాలయంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాము రాథోడ్, సుధాకర్, ఏం రేఖ తదితరులు పాల్గొన్నారు.

## 30న భూభారతి చట్టంపై అవగాహన

**సూర్య- నవీపేట్**

భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 30న మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరు కానున్నారు. రైతులందరూ సకాలంలో హాజరై తమ భూ సమస్యలు ఏవైనా ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగలరు.

# మహిళలను అవమానించిన కెసిఆర్ కు మహిళలే సమాధానం చెబుతారు

**సూర్య- బిక్కనూర్**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బి ఆర్ ఎస్ రజితోత్సవ సభ పేరిట మహిళలను అవమానించాడని, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళల మన్ననలు పొందుతుంటే కెసిఆర్ హేళన చేసి మాట్లాడడం సిగ్గుచేటని, రానున్న ప్రతి ఎన్నికల్లో మహిళలు కెసిఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ఒక్కసారి కూడా పేదలకు సన్న బియ్యం అందించని కెసిఆర్ సన్న బియ్యం గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్యాల సుదర్శన్, గంగాల భూమయ్య, నర్సింలు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, దుంపల మోహన్ రెడ్డి, గుడిసె రాములు, నీల ఆంజనేయులు, నర్సూల రామచంద్రం, కర్నాల శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి పురస్కారాన్ని గోదావరిఖని లో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాల్లో తలసేమియా వ్యాధితో 200 ల మంది బాధపడుతున్నారని వారు చికిత్స నిమిత్తమై హైదరాబాద్, నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని,వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలులను ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని,ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్,సహకరిస్తున్న రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు,కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు శెట్పల్లికి మంత్రి పొంగులేటి రాక

**సూర్య,లింగంపేట్**



నేడు శెట్పల్లికి రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు.రైతు భూ సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చింద న్నారు.రాష్ట్రంలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అందులో లింగంపేట్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో లింగంపేట్ మండలం లోని శెట్పల్లిలో నిర్వహించనున్న భూభారతి సదస్సు కార్యక్రమంలో మంత్రి ఉదయం 9 గంటలకు పాల్గొననున్నారని పేర్కొన్నారు.వీరి తోపాటు ఎల్లా రెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ పాల్గొంటారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకచ్చిన భూభారతి చట్టంపై మంత్రి అవగాహన కల్పిస్తారన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా బంద్

**- స్వచ్ఛందంగా దుకాణలను మూసివేసిన వ్యాపారులు**

**సూర్య- నవీపేట్:**



మూషికరుల దాడిలో అమరులైన టువంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్ర దాడికి నిరసనగా సోమవారం మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా తలపెట్టిన బందుకు అన్ని వర్గాల వ్యాపారులు సహకరించి స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేయడంతో మండల కేంద్రంలో ప్రధాన రహదారులని బోసిపోయాయి. పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధుల్లో తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని హతమార్చడం హేయమైన చర్య అన్నారు. త్వరలోనే పాకిస్తాన్ ఉగ్రవాదులకు దిమ్మతిరిగే సమాధానం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## మామను హతమార్చిన అల్లుడు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

**సూర్య- నవీపేట్:**



కుటుంబ తగాదాలతో మామను, అల్లుడు హత్య చేసిన దారుణ ఘటన మండలంలో చోటు చేసుకుందని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన బిలమ్ సింగ్, అతని కూతురు గోమతి దుర్వే, అల్లుడు రాజేష్ దుర్వే, కుమారుడి వరుసైన రాజేంద్ర మరవి బతుకుతెరువు కోసం రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి కృష్ణ అనే వ్యక్తి వద్ద భీంగల్ లో కూలి పని చేసి 20 రోజుల క్రితం నవీపేట్ మండలం అనంత గిరిలో నిర్మిస్తున్న గోదాముల వద్ద కూలి పని చేసుకొనుటకు వచ్చారని. బిలమ్ సింగ్ కూతురు గోమతి దుర్వే ను అల్లుడైన రాజేష్ దుర్వే మద్యం సేవించి తరచుగా గొడవపడేవాడని. ఇట్టి విషయంలో మామ, అల్లుడిని మందలించేవాడు. ఆదివారం అమావాస్య కావడంతో కూలి పని లేకపోయే సరికి కూలి పని చేయగ వచ్చిన డబ్బులతో రాత్రికి మద్యం సేవించి కూతురి విషయంలో అల్లుడిని మామ మందలించడంతో ఇద్దరు గొడవ పడి పెనుగులాడుకున్నారు. మద్యం మత్తులో ఉన్న అల్లుడు రాజేష్ దుర్వే కోపముతో పక్కనే ఉన్న ఇటుకలతో మామ బిలమ్ సింగ్ తలపై చాలాసార్లు కొట్టగా తల పగిలి తీవ్ర రక్తస్రావం జరిగి బిలమ్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు తెలిపినారు. ఇట్టి విషయమై కుమారుడి వరుసైన రాజేంద్ర మరవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎస్సై వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## వదల్పర్తి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా

**- రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

**సూర్య , నాగిరెడ్డిపేట్,**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వదల్పర్తి గ్రామ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వదల్పర్తి గ్రామ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందించడంతో వెంటనే ఎస్సై సిబ్బందితో వదల్పర్తి వాగు వెళ్లినట్లు తెలిపారు. వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లు అక్రమ ఇసుక తరలించే ప్రయత్నం చేస్తుండగా వాటిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అయ్యపల్లి, ఎక్కపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు పోచబోయిన భాస్కర్, ఎల్లముల్ల సాయిలు ఇద్దరు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలించే ప్రయత్నం చేశారని, ఒక ట్రాక్టర్లో ఇసుకను లోడ్ చేశారని ఆయన తెలిపారు. దీంతో అక్రమంగా ఇసుకను తరలించి రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా మండలంలో వాగుల నుంచి , మంజీర నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## మంత్రి పాల్గొనే భూభారతి సదస్సుకు స్థలం ఎంపిక

**సూర్య,లింగంపేట్**



నేడు శెట్పల్లిలో భూభారతి సదస్సులో పాల్గొనేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా గ్రామం లోని చెరువు ప్రాంతంలో భూభారతి సదస్సు నిర్వహించేందుకు స్థలాన్ని ఎంపిక చేసి ట్రాక్టర్లతో చదును చేయించారు.స్థలం ఎంపికలో భూభారతి ప్రత్యేక అధికారి రాజేంద్రకుమార్,ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి పంటను సకాలంలో అధికారులు కొనుగోలు చేయాలి

**- జిల్లాకలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండలం లోని గోర్గల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యా న్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. రైతుల మాట్లాడుతూ, లారీల కొరత ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ట్రాన్స్ఫర్ ధ్వంసం చేసి, దొంగలించిన దుండగులు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి లిఫ్ట్ ట్రాన్స్ఫారం ధ్వంసం చేసి, కాపర్ ను దొంగలించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలకు వెళితే గత రెండు రోజు క్రింద కందకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసినటువంటి లిఫ్ట్ ట్రాన్స్ఫార్ గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని విలువైనటువంటి రాగి కాపర్ ను దొంగలించి, ట్రాన్స్ఫార్మర్ను వదిలి వెళ్లినట్లు ఉన్న సంఘటనను స్థానిక లిఫ్ట్ చైర్మన్ గయాసుద్దీన్ చూసి, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులకు తెలపడంతో వారు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య- నవీపేట్**



జమ్మూ కాశ్మీర్ పహల్గా వ్ ఉగ్ర దాడికి వ్యతిరేక ంగా సోమవారం జన్నేపల్లి గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో మృతి చెందిన సుమారు 27 మంది హిందువులైన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ రమణ రావు మాట్లాడుతూ. పెహల్గామ్ ఉగ్రదాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందిన్నారు. ఈ దాడి సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తోందన్నారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని, ప్రశాంతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ నిప్పులు పోస్తుందని మండిపడ్డారు. భారతను దెబ్బతీయాలని చూస్తే పాకిస్తాన్ తప్పక మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ రావు, మాజీ ఉపసర్పంచ్, రాజు, సురేష్, దాసు, లక్ష్మణ్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలు దళారులకు అమ్మొద్దు

**- సొసైటీ చైర్మెన్ ఏగుల నర్సింలు**

**సూర్య ఎల్లారెడ్డి**



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన జొన్నపంటను దళా రులకు అమ్మొద్దని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని బిక్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు, సబ్ సెంటర్ ను సొసైటీ చైర్మెన్ ఏగుల నర్సింలు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాల్లోనే జొన్న అమ్మి గిట్టుబాటు ధర పొందా లని జొన్న రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాయిరెడ్డి, బాపురెడ్డి, శ్రీకాంత్, మహేందర్, మైసయ్య రైతులు పాల్గొన్నారు.

# భూభారతి తో భూ వివాదాలు పరిష్కారం

## - కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్

**సూర్య- బాన్సువాడ.**



రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే భూభారతి చట్టం ప్రకారంగా సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలోసోమవారంభూభారతిపై రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందన్నారు. ధరణీ స్థానంలో భూభారతి చట్టం అమల్లోకి వచ్చిందని, ఇందులో రైతుల సమస్యలు సజావుగా పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి రాజు, తహసిల్దార్ వరప్రసాద్, డిఎల్ పి ఓ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---

## నిజాంసాగర్ లో ఎడ్ల బండెక్కిన

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**




నిజాంసాగర్ మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు లకు నిజాంసాగర్ మండల రైతులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సోమవారం మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు లు ఎడ్ల బండి పై ఎక్కి వారాంతపు సంతలో నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం వద్దకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పిట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్, మండలంలోని గ్రామాల నుండి తరలివచ్చిన రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్ పై వెళుతున్న డీసీఎం డ్రైవర్ మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పాల్వంచ : కామారెడ్డి – సిరిసిల్ల రహదారి పైజరిగిన రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మృతి చెందాడు. పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన బొట్ల సంజీవ్ (35) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. డీసీఎం డ్రైవర్ గా పనిచేస్తున్న బొట్ల సంజీవ్ ఎప్పటి మాదిరిగానే కామారెడ్డిలో డీసీఎం పెట్టి బైక్ పై ఇసాయిపేట గ్రామానికి తిరిగి వస్తున్నాడు. కామారెడ్డి – సిరిసిల్ల రహదారి పై ఉగ్రవాయి మైసమ్మ వద్ద గూడ్స్ ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్పందించిన స్థానికులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి పంపించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడవడంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగింది. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## దొరికిన బంగారు చెవి కమ్మలు అప్పగింత

### -నిజాయితీ చాటుకున్న హెూటల్ యజమాని

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుకాల గల ఇమ్రాన్ హెూటల్లో ఆదివారం సాయంత్రం దొరికిన బంగారు చెవికమ్మలను హెూటల్ యజమాని సయ్యద్ మొయిజుద్దీన్ పోగొట్టుకున్న మహిళకు తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. ఆదివారం సాయం త్రం హెూటల్కు వచ్చిన మహిళ టిఫిన్ చేసిన అనంతరం తిరిగి వెళుతున్న సమయంలో బంగారు కమ్మలు హెూటల్లో పడిపోయాయి. వాటిని చూసిన సయ్యద్ ముయుజుద్దీన్ తీసుకొని పక్కనపెట్టి హెూటల్ లో గల సీసీ కెమెరాలు పరిశీలించి కమ్మలు పోగొట్టుకున్న మహిళ సోమవారం రావడంతో వాటిని సాయంత్రం నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో చెవి కమ్మలను పోగొట్టుకున్న మహిళలకు అప్పగించారు. నిజాయితీగా చెవి కమ్మలుతిరిగి ఇచ్చిన సయ్యద్ మొయిజుద్దీన్ కు ఎస్సై శివకుమార్ అభినందించారు.

## దేవునిపల్లి ప్రాంతంలో పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసుల దాడి 60 వేల 400 పట్టు బడి పైకలు 9 సెల్ ఫోన్లు సీజ్

### - దేవునిపల్లి ఎస్ఐ రాజు వెల్లడి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దేవనపల్లి పీఎస్ పరిధిలోని దేవి విహార్ ఫేస్ 3లో విశ్వసనీయ సమాచారం మేరకు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా దీని విషయమై దేవునిపల్లి ఎస్సై మరియు సిబ్బంది వెళ్లి అక్కడ రైడ్ చేయగా తొమ్మిది మంది వ్యక్తులు పట్టుబడినట్లు, వారి నుండి 60 వేల 400 రూపాయల నగదు రెండు బైకులు తొమ్మిది సెల్ఫోన్లను సీజు చేయడం జరిగింది. దేవనపల్లి పీఎస్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన మరియు గంజాయి సేవించిన గంజాయి అమ్మిన నటి వివరాలను మాకు ఇచ్చినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము ఎవరైనా ఈ నేరాలకు పాల్ప పడినట్లు అయితే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.

## ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ఘన స్వాగతం

**సూర్య రాజంపేట**



ఎమ్మెల్యే మదన్ మోహన్ విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఘన స్వాగతం లభించింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఈ సందర్భంగా కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు సంతోష్ కుమార్, రవి, మోహన్ రెడ్డి, ప్రభాకర్, రమేష్, రాజంపేట మండలంలోని అరగొండ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు కూడా సాగాయి. నాయకుల్లో ఉత్సాహం కనిపించింది.

## ప్రమాద స్థలాలను పరిశీలించిన పోలీసు అధికారులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలో రోడ్డు ప్రమాదా లు జరిగే స్థలాలను సోమవారం అధికారులు పరిశీలిం చారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, ఆర్టీసీ, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలించి ప్రమాదం జరగడానికి గల కారణాలను విశ్లేషించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నివారణ చర్యల నివేదికను తయారు చేశారు. నివేదికను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు పంపుతామని సిఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో అఖండ హరినామ సప్తహా

**సూర్య -పిట్లం**

పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహా నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమ వేడుకలు సోమవారం పోచయ్య మహారాజు అధ్యక్షతన ఘనంగా ప్రారంభించామని, కిష్టాపూర్ గ్రామానికి చెందిన భక్తులు నారాయణ టీచర్ తెలిపారు. ఈ సప్తహ కార్యక్రమం 28/4/2025 నుండి 5/5/2025 వరకు ఏడు రోజులపాటు నిరంతరంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమ వేడుకలు ప్రతిరోజు ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. కాకడ హారతి తో ప్రారంభంమై ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు ఘాత పూజ మరియు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు ప్రవచన కార్యక్రమం , మరియు7, గంటల నుండి 9 గంటల వరకు హరిపాట్ కార్యక్రమం,9 నుండీ రోజువారీగా ప్రత్యేకత పొందిన గొప్ప గొప్ప మహారా జులచే కీర్తన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. వారం రోజులపాటు ఎవరు కూడా గ్రామంలో మాంసాహారాలు ముట్టుకోవద్దని మత్తు పానీయా లకు దూరంగా ఉండాలన్నారు .కార్యక్రమంలో భక్తులు నారాయణ టీచర్, గ్రామ పెద్దలు దామోదర్ రాజ్ , బాలరాజు కండక్టర్ .? తుపాకుల సాయిలు , అవారి గంగాధర్ , నిత్య హరినామ సంకీర్తన భజన మండలి భక్తులు మార్గం సాయిలు, గంపలి హన్మండ్లు, తుపాకుల బాలరాజ్, డి. బాల్ రాజ్ , సత్తయ్య, పండరి, , టి.బాలరాజ్ , కే గంగారం , కయ్యా భూమయ్య , గాయకులు జ్ఞానేశ్వర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని గోర్గల్ గ్రామం లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులు వరి ధాన్యాన్ని చన్నీ పడుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం వేగవంతం చేయాలని తూకం చేసిన ధాన్యాన్ని వెనువెంటనే లారీల్లో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని నిర్వాహకుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తహసిల్దార్ బిక్షపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, అచ్చంపేట సహకార సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, రామా గౌడ్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

గ్రంథాలయాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంసాగర్ వచ్చిన ఆయన గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయం సమస్యలను సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి సహకారంతో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. పాఠకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను విస్తరిస్తూ యువతలో పఠన సంస్కృతిని పెంపొందించే దిశగా కృషి చేస్తామన్నారు.. ప్రజలు గ్రంథాలయాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, విజ్ఞానం వ్యాప్తికి ఇది పెద్ద వేదిక అవుతుందని ఆయన అన్నారు. మండల కేంద్రానికి వచ్చి ఆయనకు గ్రంథాలయంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాము రాథోడ్, సుధాకర్, ఏం రేఖ తదితరులు పాల్గొన్నారు.

## 30న భూభారతి చట్టంపై అవగాహన

**సూర్య- నవీపేట్**

భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 30న మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరు కానున్నారు. రైతులందరూ సకాలంలో హాజరై తమ భూ సమస్యలు ఏవైనా ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగలరు

## పండరీపూర్ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న పోచారం

**సూర్య- బాన్సువాడ.**

మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం రుక్మిణీ పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. విట్ఠలేశ్వరుని భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.